అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 221 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 07 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# మళ్లీ బండి చేతికి బీజేపీ పగ్గాలు



**అక్షరవిజేత, తెలంగాణ :** బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఆయన యూత్ ఐకాన్. యూత్ లో ఆయన అంటే అంత క్రేజ్ మరి. ఒకప్పుడు కరీంనగర్ జిల్లా వరకే తెలిసిన నేత ఇప్పుడు ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు తయారయ్యారు. ఎన్నిక ఏదైనా ఆయన వచ్చి ప్రచారం చేయాలని పార్టీలోని నేతలు, అభిమానులు కోరుతున్నారంటే ఆయన స్టామినా అర్థం చేసుకోవచ్చు. బీజేపీకి ఆయనో టానిక్‌లాంటోడు. 2020 మార్చి లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్ బాధ్యతలు తీసుకున్నారు. అధ్యక్షుడిగా కొనసాగినన్ని రోజులు రాష్ట్రంలో పార్టీకి వచ్చిన, తెచ్చిన ఊపు అంతాఇంతా కాదు. ఒకవిధంగా చెప్పాలంటే.. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి సంజయ్ అధ్యక్షుడికి ముందు.. ఆ తరువాత అన్నట్లుగా ఎవరైనా అంటుంటారు. అందుకే.. బీజేపీ అభిమానులు ఇప్పుడు మళ్లీ సంజయ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. పార్టీకి ఆయన అయితేనే వంద శాతం న్యాయం చేస్తారని అంటున్నారు. బీజేపీ ఇప్పుడు క్షేత్రస్థాయి వరకూ వెళ్లిందంటే అది ఆయన చలువేనని.. ప్రతి గడపకు కమలం పువ్వు పరిచయం అయిందంటే ఆయనే కారణమని చెప్తున్నారు. ఒకప్పుడు బీజేపీని కేవలం జాతీయ పార్టీగానే పరిగణించిన రాష్ట్రంలో.. ఆయన రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక మహాశక్తిలా మార్చాడని పలువురు సీనియర్లు సైతం పలు సందర్భాల్లో కొనియాడిన దాఖలాలు ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. సంజయ్ అధ్యక్షుడిగా కొనసాగినన్ని రోజులు.. కేసీఆర్‌కు, ఆ పార్టీకి చుక్కలు చూపించారు. తెలంగాణ భవిష్యత్ ఇక బీజేపీనే అనే అనేంతగా టాక్ తెచ్చారు. ఈసారి టర్మ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీదే అధికారం అన్నట్లుగా మూమెంట్ తీసుకొచ్చారు. ప్రజలు సైతం ఆ పార్టీని ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నారని రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. కానీ.. అనూహ్యంగా గత ఎన్నికలకు కొన్ని నెలల ముందు అధిష్టానం ఆయనను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. 2023 జూలైలో ఆయనను తప్పించి మరోసారి కిషన్ రెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఆ సమయంలో పార్టీ అధిష్టానంపై పెద్ద ఎత్తున విమర్శలు సైతం వచ్చాయి. కేవలం బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందని కార్యకర్తలు సైతం భగ్గుమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరఫున రాష్ట్రం మొత్తం తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పార్టీ ఉనికిని ఎక్కడా కోల్పోకుండా తన వంతు కృషి చేశారు. ఇక ఇప్పుడు పార్టీ పరిస్థితి ఏ మాత్రం బాగోలేదని, అప్పటి ఊపు లేదని కార్యకర్తలు బాహాటంగానే వాపోతున్నారు. ఇక ఎంపీ ఎన్నికల్లో మరోసారి గెలిచిన ఆయనను.. మోడీ ప్రభుత్వం కేబినెట్‌లోకి తీసుకుంది. కేంద్ర సహాయ మంత్రిని చేసింది. మళ్లీ పార్టీ పగ్గాలు అప్పగించాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతోంది. దశాబ్దకాలం తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో మంచి దూకుడు మీద ఉంది. అయితే.. ఆ దూకుడుకు అడ్డుకట్ట పడాలంటే.. ప్రభుత్వంపై ఫైటింగ్ చేయాలంటే మళ్లీ సంజయ్ అధ్యక్షుడు అయితేనే కరెక్ట్ అనే అభిప్రాయాలు పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. ట్రాఫిక్‌లోనే వాహనదారులు అయితే.. పార్టీ కార్యకర్తల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు అధిష్టానం సైతం ఆలోచనలో పడినట్లుగా తెలుస్తోంది. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పార్టీ గ్రాఫ్‌ను, ప్రస్తుత పరిస్థితిని సమీక్షించినట్లు సమాచారం. అందుకే.. తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మరోసారి బండి సంజయ్‌కే పార్టీ పగ్గాలు అప్పగిస్తే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో కమలానికి ఛాన్స్ ఉంటుందని అనుకుంటున్నారట. అందుకే త్వరలోనే సంజయ్‌ని అధ్యక్షుడిగా ప్రకటిస్తారని టాక్ నడుస్తోంది. మరోవైపు హైకమాండ్ నిర్ణయానికి బలం చేకూర్చేలా.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చారు. వరద నష్టం అంచనా వేసేందుకు ఏరియల్ సర్వే నిర్వహించారు. అయితే.. ఆయనతో పాటు బండి సంజయ్‌కి ఆ బాధ్యతలను అప్పగించారు. చౌహాన్‌తో కలిసి సంజయ్ ఏరియల్ సర్వేలో పాల్గొనడం విశేషం. వీటన్నింటినీ చూస్తూ మళ్లీ కమలం సారథిగా సంజయ్ కాబోతున్నాడని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పంట నష్టపోయిన రైతులను బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**-ఇండ్లు కూలిపోయిన వారికి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి**
**-మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియో ప్రకటించాలి**
**-సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి డిమాండ్**



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** పంట నష్టపోయిన రైతులను బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు సిపిఐ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి.సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు.చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆర్డీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం మీడియా ద్వారా మాట్లాడుతూ,,,అకాల వర్షాల వలన నీట మునిగిన పంటలను ఇండ్లు కోల్పోయిన బాధితులను చనిపోయిన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే పరిష్కరించాలని అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.చేవెళ్లలో 75 సర్వే నెంబర్లు ఇండ్ల స్థలాల కోసం గత 18 నెలలుగా గుడిసెలేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు చెల్లించాలని ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేయాలని రైతు రుణమాఫీ చెయ్యాలని రైతుబంధు వెయ్యాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్,మొయినాబాద్ మండల కే.శీను,షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య,శంకర్పల్లి రైతు సంఘం నాయకుడు గోపాల్ రెడ్డి,మండల సిపిఐ సహాయకార్యదర్శి ఎండి మక్బూల్,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ,మహిళా సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏం మంజుల,పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ షౌరీలు,లలిత,యాదగిరి,పెంటయ్య,సాయిలు,జిల్లా బిఓసి నాయకుడు ప్రభాకర్,ఆనందం,తదితరులు పాల్గొన్నారు...

## హత్నూర మండలం షేర్ కంపల్లి పలుగు మీది పోచమ్మను దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు

**-పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలు కాపాడుకుంటా: మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం షేరా?న్పల్లి గ్రామం లోని పలుకుమీది పోచమ్మ ఆలయాన్ని ఎంపీ రఘునందన్ రావు దర్శించుకున్నారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో నాకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు అందరికీ పేరుపేరునా నమస్కారం తెలుపుతున్నానని ఆయన అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ గెలిచే సీటు ఏదైనా ఉన్నదంటే అది ఎంపీ స్థానం అని పదేపదే చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎవరి ఊహకు అందకుండా మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అయిన నన్ను గెలిపించి ఈ పార్లమెంట్ స్థానం నుండి ఢిల్లీకి పంపినందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ స్థానంలో టిఆర్ఎస్ పార్టీ ఎంత డబ్బు ఖర్చు పెట్టిందో మనందరికీ తెలుసునని, అయినా భారతీయ జనతా పార్టీ ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా మెదక్ పార్లమెంట్ పరిధిలో విజయం సాధించడం గర్వంగా ఉందని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో పార్టీ సభ్యత కార్యక్రమం నడుస్తుందని ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీ గుర్తింపు కార్డును పార్టీ ఇవ్వాలని తీర్మానం చేసిందని, అందుకే ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డును పార్టీ కేటాయిస్తుందని ఆయన అన్నారు. పార్టీ సభ్యత కార్యక్రమంలో ప్రతి నాయకుడు 100 మంది సభ్యులను నమోదు చేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రపంచ దేశాలలో అత్యధికంగా భారతీయ జనతా పార్టీకి సభ్యులు ఉన్నారని, ఆ పార్టీ ఆది నాయకులైన భారత ప్రధానమంత్రి కూడా భారతీయ జనతా పార్టీ నాయకుడైనని ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తల, నాయకులు గుర్తించాలని ఆయన అన్నారు. మనం కూడా ప్రపంచంలో అతిపెద్ద పార్టీలో సభ్యులుగా ఉన్నందుకు గర్వించదగ్గ విషయమని, అందుకే అందరూ 100 మందితో సభ్యత్వాన్ని చేయించాలని పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాల్లో అతిపెద్ద దేశాలైన రష్యా, అమెరికా ఇలాంటి దేశాలు మన దేశ ప్రధాని ఎంతో గౌరవిస్తున్నాయని, మన ప్రధాని నరేంద్ర మోడీకి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన తెలిపారు. రష్యా, ఉక్రెన్ యుద్ధం విషయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మధ్య వర్తిత్వం వై ఇస్తామంటే యుద్ధం విషయంలో ఆలోచన చేస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ అనడం భారతీయశానికి ఎంతో గర్వకారణం అని, ప్రపంచ దేశాల్లో ఎంతోమంది నాయకులు ఉన్న, ప్రపంచ దేశాల్లో అగ్రగామి నాయకులు ఉన్న ఈరోజు భారతదేశ ప్రధానికి రాజన్నత ఏమిటో మనందరికీ తెలుసునని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రగుళ్ల మురళీధర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రాంరెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సంఘసాన్ని సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద బాధిత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

## -యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలో గత కొన్ని రోజుల క్రితం రాష్ట్రంలో అతి పెద్ద వర్షం మానుకోట జిల్లాలో మరిపెడ మండలంలో భారీ వర్షం కారణంగా సీతారాం తండా చిల్లంచర్ల ఊల్లేపల్లి ఎల్లంపేట గ్రామం దాదాపు 500 మంది విద్యార్థులు ఈ గ్రామాల్లో వరద ఉధృతకు విద్యార్థుల యొక్క ఇండ్లకు వర్షం నీరు రావడం కారణంగా విద్యార్థుల యొక్క పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వరదలో కొట్టుకపోవడం వలన యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మరిపెడ మండలం లో ఎంఈఓ పూల్చంద్ సిఆర్పి శ్రీనివాస్ సి ఓ సృజన మహేష్ బి రవీందర్ బంగార్య జానకి రాములు జ్యోతి రమేష్ బి హుస్సేన్ అధికారులకు యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున వివిధ గ్రామాల్లో ఉన్న విద్యార్థుల సమస్యలను పాఠ్యపుస్తకాలు వేగవంతంగా మరిపెడ మండలంలో గ్రామాల్లో విద్యార్థులకు అందించాలని లేనియెడల విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని వీరబాబు సిఆర్పి లకు వివరించడం జరిగింది. వివరించిన రెండు రోజుల్లోనే ఎంఈఓ ఫుల్ చందు సీఆర్పీలు అధికారుల చొరవతో మరిపెడ ఎంఈఓ ఆఫీస్ కు శుక్రవారం పాఠ్యపుస్తకాలు రావడం జరిగింది ఎంఈఓ ఆఫీస్ నుంచి వివిధ పాఠశాలలకు తరలించనున్న అధికారులు అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేసిన యూఎస్ఏ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మండల నాయకులు సుధీరు సందీప్ క్రాంతి ప్రణయ్ దీప్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -డాక్టర్ గుగులోత్ రవి కుమార్



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లి, భీచరాజపల్లి తాళ్లకల్ గ్రామాలలో ఎల్లంపేట లక్ష్మా తండ, పూసల తండలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. శిబిరాల్లో మొత్తం 220మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. జ్వరాలపై సొంత నిర్ణయం తీసుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ,సతీష్ సాయి శ్రీ,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, మాధవి ,నర్సయ్య ఏఎన్ఎంలు పద్మ, రాములమ్మ, చంద్రకళ, విజయ,మోహినమ్మ, నాగమణి, ఝాన్సీ,రోజమణి,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యసాధన సులభం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** విద్యార్థులు తమ లక్ష్యసాధనలో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యం సులభం అవుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కిష్టారెడ్డి, కూర జయదేవ్ లు అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరెంట్ గెస్ట్ గా అలీముద్దీన్, కళాశాల పూర్వ విద్యార్థి అతిధిగా డాక్టర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని జగద్గురువుగా నిలపాలంటే అందరూ కూడా దేశభక్తి సామాజిక సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. ఈనాడు అమెరికాలో అగ్రస్థానంలో అన్ని రంగాలలో భారతీయులు సేవలందిస్తున్నారని, సంకల్ప బలం ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దానికి మన ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని, విద్యార్థులు తల్లిదండ్రుల గౌరవాన్ని నిలుపుతూ , వారి ఆశలు, ఆశయాలు నెరవేర్చలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని డిమాండ్



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** పేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పసుపుల గ్రామం నుండి పొ లాలకు వెళ్లే దారిలో గల నక్కల వంపు వాగులో రైతులు వేసుకున్న కల్వర్టులో వేసిన సిమెంట్ పైపులు సైతం కోసుకొని పోయి దాదాపు 10 ఎకరాల వరకు పంట పొలాలలో నీరు పారుకుంటూ పొలాలలోని ఒడ్లు కట్టలు తెగిపోయి తీవ్ర నష్టం జరిగింది.ఈ వర్షాలు పడ్డప్పుడు వాగు అవతల రైతుల పొలాలకు కూడా వెళ్లలేకపోతున్నారు. అలాగే పొలాల దగ్గర ఉన్న పశువులు కూడా పస్తులు ఉండాల్సి వస్తుంది. కనుక ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులు వాగు దాటేలా ఒక బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎం. లింగం గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, జె. రవికుమార్ గౌడ్, రాజు గౌడ్, గోవిందు, వెంకటరమణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఏం ఎల్ గండ్ర వెంకటరమణా రెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా. చిట్యాల మండలం,గుంటూరు పల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే.వెల్ది నాగేశ్వర్ రావు ఇటీవల మరణించగా నేడు వారి ఇంటికెళ్ళి వారి చిత్ర పట్టం వద్ద నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.

వారి వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, PACS చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న,నాయకులు శ్రీమన్నారాయణ, కూస ప్రశాంత్ రెడ్డి, సదా తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యసాధన సులభం




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** విద్యార్థులు తమ లక్ష్యసాధనలో విజయం సాధించాలంటే క్రమ శిక్షణతో కష్టపడితే లక్ష్యం సులభం అవుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కిష్టారెడ్డి, కూర జయదేవ్ లు అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరెంట్ గెస్ట్ గా అలీముద్దీన్, కళాశాల పూర్వ విద్యార్థి అతిధిగా డాక్టర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని జగద్గురువుగా నిలపాలంటే అందరూ కూడా దేశభక్తి సామాజిక సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. ఈనాడు అమెరికాలో అగ్రస్థానంలో అన్ని రంగాలలో భారతీయులు సేవలందిస్తున్నారని, సంకల్ప బలం ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దానికి మన ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని, విద్యార్థులు తల్లిదండ్రుల గౌరవాన్ని నిలుపుతూ , వారి ఆశలు, ఆశయాలు నెరవేర్చలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమం అని సిడిపిఓ సుబ్బలక్ష్మి, 20వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం 20వ వార్డు జమ్మిగడ్డలో పౌష్టికాహార వారోత్సవాలో వారు పాల్గొని మాట్లాడారు పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డ క్షేమమని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవాలని దానివలన రక్తహీనత లేకుండా సుఖ ప్రసాదం జరుగుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురవుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని వారికి అదనంగా ఒక గుడ్డు, 100 ml పాలు, బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా పిల్లల్ని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ దాసరి నగిత, అంగన్వాడీ టీచర్స్ భరణి రెడ్డి,అనేలా, పద్మావతి, అంగన్వాడి ఆయాలు,పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సీ ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం




అక్షర విజేత సిద్దిపేట శివరాత్రి నరేష్ అనే వ్యక్తి సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఇ ఐ ఆర్ గాట్ ఇన్. అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట I టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది.

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత సిద్దిపేట ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగధాంపల్లిలో మరియు బి జే ఆర్ చౌరస్తా నుండి ఎన్సాన్ పల్లి వెళ్ళే బైపాస్ రోడ్ లో ఎఫ్ టి ఎల్ &బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ కట్టడాల్లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలల పై చర్యలు తీసుకోవాలనీ,మున్సిపాలిటీ ఇచ్చిన శానిటరీ& ఎన్ ఓ సి సర్టిఫికెట్లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ కి వినతిపత్రం అందించిన పి డి ఎస్ యు.పి వై ఎల్.సంఘాల నాయకులు.

# విలేకరి మిత్రులకు
# ప్రశంసా పూర్వక వేద ఆశీర్వచనం



అక్షర విజేత సిద్దిపేట సంతోషిమాత దేవాలయం సిద్దిపేటలో ఆలయ మాజీ పాలక మండలి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఏ విషయాన్ని అయినా క్లుప్తంగా ప్రజల వద్దకు వార్తలను అందజేసే గొప్ప వ్యక్తి జర్నలిస్టు అలాంటి జర్నలిస్టులు ప్రింట్ మరియు మీడియా మిత్రులకు వారు వారి కుటుంబ సభ్యులందరూ కూడా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని వారికి వేద బ్రాహ్మణులైన అర్చకులు శ్రీ పొడిచేటి రామకృష్ణ వారి పరివార అర్చకులతో వారి గోత్రనామార్చనలతో అష్టోత్తర పూజలు నిర్వహించి వారు అందరూ కూడా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విలేకరులందరికీ ఆశీర్వచనం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మంకాల నవీన్ కుమార్, మాజీ ధర్మకర్త గాదగొని సత్యం గౌడ్ మాట్లాడుతూ సమాజంలో విలేకరి పాత్ర ఎంతో కీలకమైనదని ఎలాంటి సందర్భాల్లో నైనా వారు త్యాగశీలులుగా ముందుకు వచ్చి వార్తలు సేకరించి ప్రజలకు తెలియజేస్తున్నారు అలాంటి ముఖ్య వ్యక్తులైన విలేకరుల దినోత్సవం సెప్టెంబర్ 6న పురస్కరించుకొని వారిని గౌరవించుకోవడం ఒక బాధ్యతగా అనుకొని వారికి అమ్మవారి సమక్షంలో వేద ఆశీర్వచనం జరిపించారు ఈ సందర్భముగా ఆలయ పాలక మండలి వారు వారి సుఖశాంతులను కోరుకుంటూ వారందరికీ జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలియజేసి వారు కూడా అందరి మేలు కోరుతూ లోక కళ్యాణం కోసం ముఖ్య బాధ్యులుగా పని చేస్తున్నారు అని వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఆలయ పాలక మండలి మాజీ ఛైర్మెన్ కాచం కాశినాథ్, మాజీ ధర్మకర్తలు ఆలయ అర్చకులు శాకం మధుసూధన్ రావు, కార్యనిర్వాహణాధికారి పి. విశ్వనాథ్ శర్మ, సిబ్బంది శంకర్, వాసు, సహా అర్చకులు సాయి కృష్ణ, బావయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ ప్లేస్ లేక...రహదారిపైనే వెహికల్స్ పార్కింగ్

**-హాస్పిటల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం**

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**-రాకపోకలకు ఇబ్బంది అవుతుందంటున్న ప్రజలు**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి రోహిత్ పిల్లల హాస్పిటల్, ముందు పార్కింగ్ ఏరియా ను తలపించే విధంగా, వెహికల్స్ ఉండడంతో, ఇటు వాహనదారుల అటు పాదాచారులకు రోజురోజుకు ఇబ్బందికరంగా మారింది. రోహిత్ పిల్లల హాస్పిటల్ కు, వెహికల్స్ పార్కింగ్ లేకపోవడం వలన రోడ్డుపైనే వెహికల్స్ పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కింగ్ ప్రదేశం లేకుండా, హాస్పిటల్ నిర్వాహకులు మాత్రం వారి ఇష్టారాజ్యంగా హాస్పిటల్ నిర్వహిస్తున్న కూడా మున్సిపల్ అధికారులు మాత్రం చూచి చూడనట్టు వ్యవహరించడం విశేషం. పేషంట్ల నుండి వచ్చే డబ్బును దండుకొని ధనార్జన ధ్యేయంగా పనిచేయడమే తప్ప వారికి కల్పించాల్సిన వసతులు పిల్లల హాస్పిటల్ లో కల్పించకపోవడం, చర్చనీయాంశంగా మారింది. ఈ హాస్పిటల్ ముందు నుండి వెళ్లే మెయిన్ రహదారి చింతలపల్లి గ్రామానికి వెళ్లే రహదారిగా ఉండడం ఈ రహదారికి చుట్టుపక్కల హాస్పిటల్ కు వచ్చే వాళ్ళ వెహికల్స్ ను దారికి అడ్డంగా నిలపడంతో, చింతలపల్లి వెళ్లే గ్రామీణ వాసులకు, చుట్టుపక్కల ఉన్న, కుటుంబాలకు ఇబ్బందిగా మారిపోయింది. అదేవిధంగా, పిల్లలకు వాడే ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్, వ్యర్థ పదార్థాలను, పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారని వాటి నుండి వచ్చే దుర్వాసనకు చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు అనారోగ్యానికి గురి అవుతున్నామనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కావున తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై స్పందించి, రోహిత్ పిల్లల హాస్పిటల్ నిర్వాకులపై తగిన చర్యలు తీసుకొని చింతలపల్లి వెళ్లే వాహనదారులకు పాదాచారులకు చుట్టుపక్కల నివాసం ఉంటున్న కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# బాధితులను ఆదుకోవడం కోసం ఎమ్మెల్యేలు తక్షణం స్పందించాలి

**-బిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్**



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరు జిల్లాలో జరిగిన అత్యధిక వర్షాల వల్ల బలవుతున్న రైతులను,పూరి గుడిసెల కూలిపోయి బాధపడుతున్న బాధితులను ఆదుకోవడానికి తక్షణమే స్పందించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.బాధితులను ఆదుకోవడం కోసం సంబంధిత అధికారులను వెనివెంటనే పురిగొలిపి ఎక్కడికక్కడ సహాయ కార్యక్రమాలు తీసుకునేటట్లు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికి తగిన విధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా అవసరమైన వేళలో ఆపద సమయాల్లో బాధితులకు గాని వారికి సాయపడే కార్యక్రమాల్లో అధికారులకు గాని సాయం చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు.వర్ష బాధితులు ఇప్పటికే జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సహకారం కోసం కోరుతున్నరని వారి విన్నపానికి వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు.కొత్తపల్లి మండలం ఎక్కమెడలో ఇల్లు కూలి మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవడం కోసం పాలమూరు ఎంపీ డి కే అరుణ అక్కడికక్కడే సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సహాయ కార్యక్రమాలకు స్పందించిన తీరు అభివందనియమని పేర్కొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలు

**-ఇండోస్టార్ హెూ మ్ ఫైనాన్స్ క్లస్టర్ మేనేజర్ బొర్రా సాయి సుమన్ కుమార్**



అక్షర విజేత, తాడేపల్లిగూడెం: పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఇండోస్టార్ హెూ మ్ ఫైనాన్స్ క్లస్టర్ మేనేజర్ బొర్రా సాయి సుమన్ కుమార్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకున పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం తాడేపల్లిగూడెంలో మట్టితో చేసిన గణపతి ప్రతిమలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సాయి సుమన్ కుమార్ మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలకు రంగులు పూయడం ద్వారా ఆ యొక్క మట్టి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు పర్యావరణానికి హాని చేసే రంగు పూసిన ప్రతిమలు జల కాలుష్యం తో పాటు వాయు కాలుష్యం ద్వారా మానవ మనుగడతో పాటు జలచరాలతో పోటు ఇతర జంతువులకు హాని కలుగుతుందని ప్రతి ఒక్కరు మట్టితో చేసిన గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మరపట్ల నాగేంద్ర, సి ఓ అచ్యుత రామారావు, ఎగ్జిక్యూటివ్స్ సత్యనారాయణ, సుధీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్త తమ గ్రామాల్లో ప్రజలకు అండగా ఉండాలి...!!

**-నాయకులకు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ విజ్ఞప్తి.**

**- అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రతీ కార్యకర్త పాల్గొనాలి...**



అక్షర విజేత మరిపెడ:- ప్రతి కార్యకర్త వరద బాధితుల కు అండదండగా ఎల్లవేళలా ఉండాలని,మీరు మీ గ్రామాలలో ఉన్న అధికారులను సంప్రదించి ముఖ్యంగా వ్యవసాయ,విద్యుత్,మిషన్ భగీరథ,పంచాయతి రాజ్ ,ఇరిగేషన్,వైద్యశాఖ అధికారులను మీ గ్రామాల్లోకి పిలిపించి.మీరు దగ్గరుండి జరిగిన నష్టాన్ని అంచనా దానికి అనుగుణంగా పై అధికారులు స్పందించి భవిష్యత్తులో రాబోయే పరిణామాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాతర రామచంద్రనాయక్ అందరినీ కోరారు.అదే విధంగా సీజనల్ వ్యాధుల భారిన పడకుండా మీ గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఈ పది రోజులు మీ గ్రామం లో విధిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించాలని మీ అందరిని కోరుతూ, ఆశిస్తున్నాను.

# మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### - మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మట్టి గణపతులను పూజిస్తూ.. పర్యావరణాన్ని కాపాడుదాం అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయకులను పూజిస్తే పర్యావరణానికి హితమని మంచి ఉద్దేశంతో.. మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ హనుమాన్ మందిర్ దగ్గర మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, మహిపాల్ ఆర్పి పద్మ, స్థానికులు పాల్గొన్నారు.

# గణేష్, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు

### -ఐక్యమత్యంతో ఉంటేనే శాంతి వాతావరణం

### - వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** గణేష్, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ భవన్ లో రాబోయే పండుగలు మీలాద్ ఉన్ నబీ, గణేష్ ఉత్సవాలను దృష్ట్యా పలు శాఖల అధికారులు, వివిధ కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన శాంతి సమావేశం లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మీలాద్ ఉన్ నబీ, వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని, మీలాద్ ఉన్ నబీ , గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులను, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని, వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమం లో పెట్టి ట్రాఫిక్ జామ్ లు కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర,మీలాద్ ఉన్ నబీ ర్యాలీ లలో వాలంటీర్ల పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ సమాచారం ద్వారా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని తెలిపినారు.

ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి గారు, వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేశ్ , వివిధ కమిటీ ల సభ్యులు మాధవ రెడ్డి, తశ్వర్ అలీ , వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు ,కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మీలాద్ ఉన్ నబీ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి ప్రమాదకరంగా మారిన పశువైద్యశాల

### -నూతన భవనాన్ని మంజూరు చేయాలి.

### -సిపిఐ నారాయణపేట జిల్లా నాయకులు పి .వెంకటేష్.

**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గల పశు వైద్యశాల ప్రభుత్వ కార్యాలయం వర్షానికి కురుస్తూ ప్రమాదకరంగా మారిందని నారాయణపేట జిల్లా సిపిఐ నాయకులు పి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని పశువైద్యశాల కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్షానికి పశువైద్యశాల గదులు మొత్తం వర్షంతో కురుస్తుందన్నారు. అధికారులు పనిచేయడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో మరమ్మత్తుల పేరిట పశువైద్యశాలకు వచ్చిన నిధులు తూతూ మంత్రంగా పనులు నిర్వహించరని ఆయన వివరించారు.వెంటనే నారాయణపేట జిల్లా




కలెక్టర్ స్పందించి మరికల్ పశువైద్యశాల నూతన భవనాన్ని మంజూరు చేయాలన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయండి



**అక్షర విజేత సిద్దిపేట** చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తే సోమవారం ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తాం.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని ,నిర్మాణ దశలోనే ఉన్న భవనంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు .నిర్మాణ దశలో ఉన్న భవనంలో శ్రీచైతన్య పాఠశాల ఎలా నిర్వహిస్తారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నిర్మాణం అవుతున్న పాఠశాలను సందర్శించి ఆందోళన చేపట్టారు.

నిర్మాణం కానీ శ్రీచైతన్య పాఠశాల భవనంకు శానిటరీ, ఎన్ఓసి,సౌండ్ నెస్,ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్స్ ఎలా ఇచ్చారో అధికారులు సమాధానం చెప్పాలనీ కోరారు.ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాల్లో పాఠశాలలను నిర్వహించడం నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు. డబ్బులకు కక్కుర్తి పడి ఇష్టం వచ్చినట్టు సర్టిఫికెట్లు జారీ చేయడం సాధారణం అయిపోయిందనీ మండిపడ్డారు. తక్షణమే ఇట్టి విషయంపై సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ,జిల్లా డీఈవో శ్రీనివాస్ రెడ్డి ఈ వివాదం పై నోరు మెదపాలని కోరారు. శ్రీచైతన్య పాఠశాలకు ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేసి ,నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని అదే విధంగా పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు .

రంగధాంపల్లి గ్రామ చెరువు శిఖం భూమిలో కట్టిన భవనంలో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాల పై ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తారీకు 9 సోమవారం రోజు ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనిల్,విజయ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డి మృతి..... అంత్యక్రియలకు హాజరైన సిపిఐ నేతలు



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** మద్దూరు మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా సమితి ఆహ్వానిత సభ్యులు, రైతు సంఘం జిల్లా నాయకులు రాజిరెడ్డి నిన్న సాయంకాలం మలణించడం జరిగింది.రాజిరెడ్డి మరణ వార్త విషయం తెలుసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు, ఆ పార్టీ శ్రేణులు రాజిరెడ్డి అంత్యక్రియలకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న సిపిఐ వికారాబాద్ మాజీ జిల్లా కార్యదర్శి ఇందనూరు బషీర్ మాట్లాడుతూ...... రాజారెడ్డి కడు బీద కుటుంబంలో పుట్టి సమాజ మార్పుకై తన వంతు కృషిచేసి అమరుడయ్యాడని, ఆయన మృతి సిపిఐ పార్టీకి, గ్రామానికి, సమాజానికి తీరని లోటని, రాజిరెడ్డి చేసిన సేవలను కొండన్న బషీర్ లు కొనియాడారు.

రాజిరెడ్డి పార్థివ దేహం పై ఎర్రజెండా ను ఉంచి ఘన నివాళులు అర్పించి ఆ పార్టీ శ్రేణులు శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ అంత్యక్రియల కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా సమితి సభ్యులు సంతోష్ శ్రీనివాస్ వెంకటేష్ నర్సింలు సీ వెంకటేష్ చెన్నప్ప ఏఐటీయూసీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు పి సురేష్ కొడంగల్ నియోజకవర్గ సిపిఐ నాయకులు శ్యాంసుందర్ ఎండి ముస్తఫా. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,ఐ ఎఫ్ టి యు నాయకులు కొండా నరసింహులు తదితరులు హాజరయ్యారు.

# పిసిసి అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

### -నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కు నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం పిసిసి అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బడుగు బలహీన వర్గాలకు ఈ ఎంపికతో పెద్దపీట వేసిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# సోషల్ మీడియా వారియర్స్ సమీక్షా సమావేశం ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కృష్ణ



**అక్షర విజేత మందమర్రి** మందమరి పట్టణంలోని ఇందు గార్డెన్ లో చెన్నూరు బెల్లంపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ. చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీలోని సోషల్ మీడియా వారియర్స్ కోఆర్డినేటర్లు చురుగ్గా పనిచేయాలని ప్రభుత్వం చేపట్టే అన్ని పథకాలను, ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని ఎలాంటి సమస్యనైనా సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి సోషల్ మీడియా ముఖ్య పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియాను ఇంకా బలోపేతం చేయాలని కోఆర్డినేటర్లకు సూచించారు. రానున్న రోజుల్లో స్థానిక ఎలక్షన్లలో సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని కోరారు. సోషల్ మీడియా వారియర్స్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరుణ్ వాల్మీకి ,చెన్నూరు అసెంబ్లీ కోఆర్డినేటర్ సృజన్, మందమర్రి మండల్ కోఆర్డినేటర్ శశికుమార్, బెల్లంపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్ఛార్జి సాయి వంశీ మండల్ కోఆర్డినేటర్లు విలేజ్ సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# యూకో బ్యాంక్ మరికల్ వారి ఆధ్వర్యంలో రుణమేళ కార్యక్రమం

**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని యూకో బ్యాంక్ శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నందిని ఫంక్షన్ హాల్ యందు రుణమేళ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూకో బ్యాంకులో రుణాలు పొందిన మహిళా సంఘాలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గ్రూపు సభ్యులతో రుణాలు తీసుకున్న వారు. తీసుకున్న డబ్బును సరైన పద్ధతిలో ఉపయోగించి బ్యాంకుకు సకాలంలో రుణాలు చెల్లించాలని అదేవిధంగా తాము కూడా అభివృద్ధి చెందాలని వారు మహిళా సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో 16 మహిళా సంఘాలకు గాను మొత్తము రూపాయలు ఒక కోటి 86 లక్షలు మంజూరు చేసినట్లుగా బ్యాంక్ అధికారులు తెలియజేశారు, అదేవిధంగా ముద్ర లోన్ విభాగంలో ఇద్దరికీ ఒక లక్ష 97 వేల చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో, యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ , అసిస్టెంట్ జోనల్ మేనేజర్ శశి భూషణ్, మరికల్ యూకో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్, క్యాషియర్ అజీమ్ పాషా, ఓం ప్రకాష్ బ్యాంక్ స్టాఫ్. ఏపీఎం చెన్నప్ప,మహిళా సంఘాల సభ్యులు, యూకో బ్యాంక్ సిబ్బంది ,ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీ లో కూలిపోయిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** తొర్రూర్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో కూలిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో నాలుగో వార్డు లో సైడ్ డ్రైనేజీ పై కూలిన కల్వర్టును సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, తొర్రూరు పట్టణం మున్సిపాలిటీగా అభివృద్ధి అయినా కూడా మౌలిక వసతులు,సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూర్ మెయిన్ రోడ్డు తర్వాత రద్దీగా ఉండే రోడ్డు, నిత్యం పట్టణంలో ఉన్నటువంటి స్కూల్ బస్సులు ఆటోలు, అదేవిధంగా ప్రతి మంగళవారం రోజు పశువుల సంతకు వచ్చే వెహికల్స్ నడుస్తున్నటువంటి ఈ రోడ్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీలను బాగు చేసి వాటిపైన కల్వర్టులు నాణ్యమైనవి నిర్మించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీసీ రోడ్ల మీద ఉన్న శ్రద్ధ పాలకవర్గానికి డ్రైనేజీ వ్యవస్థ పైన లేకపోవడం వల్లే ఈ నష్టాలు జరుగుతున్నాయని వారు అన్నారు. గత రెండు రోజులుగా స్కూల్ బస్సులు నడవకపోవడం వల్ల స్కూలుకు వెళ్లే పిల్లలు తల్లిదండ్రులు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి కూలినటువంటి డ్రైనేజీ, కల్వర్టును పునర్నిర్మించాలని కోరారు. కల్వర్టు రంధ్రం పడి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు చోద్యం చూస్తూ ఆలస్యం చేయడం వల్ల మొత్తం కల్వర్టు కూలిందని ఇప్పటికైనా అధికారులు మేలుకొని మున్సిపాలిటీలో ఉన్నటువంటి అన్ని డ్రైనేజీలను వెంటనే పునరుద్ధరించాలని లేనియెడల పట్టణంలో ఉన్నటువంటి ప్రజలందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి జమ్ముల శ్రీను, బొల్లం మమత, పస్తం భాస్కర్, శ్రీను, వెంకన్న, లింగయ్య, యాదగిరి, రామ ఊర్మిళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న గొట్టి ముక్ల లో మట్టి గణపతి ల తయారీ!

## -తెలుగు ఉపాధ్యాయులు నారాయణ గౌడ్.!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టి ముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతుల నుతయారు చేయించారు .మట్టి గణపతులు వాడడం వలన పర్యావరణం కాలుష్యానికి గురి కాకుండా వుంటుంది అని తెలుగు ఉపాధ్యాయులు నారాయణ్ గౌడ్ తెలియ చేశారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరాలు ఇంటింటి సర్వేలు





**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండలం అశోక్ నగర్ సబ్ సెంటర్ పరిధిలోని చిలుకమ్మ నగర్ లో వైద్య శిబిరం పల్లె డాక్టర్ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ఏర్పాటు చేయడం జరిగింది. చిలకమ్మ నగర్ లో డెంగ్యూ పాజిటివ్ కేస్ వచ్చినందున మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి డెంగ్యూ కిట్స్ మలేరియా కిట్ల ద్వారా టెస్టులు 31 మందికిచేసి మందులు ఇవ్వడం జరిగింది. సుమారు 84 మందికిసాధారణ జ్వరం, జలుబు, దగ్గు కీళ్ల నొప్పులు ఇతర ఎలర్జీ కి మందులు పంపిణీ చేయడం జరిగింది. డెంగ్యూ పాజిటివ్ కేస్ వచ్చిన ఏరియాలో మురికి నీటి కాలువలలో ఆంటీ లార్వా ఆపరేషన్ లో భాగంగా తిమో ఫాస్ స్ప్రే చేయడం జరిగింది. డెంగ్యూ దోమల నివారణకు ఇండ్లలో పైరిత్రం అనే మందు స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రజల ఉద్దేశించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని దోమలు కుట్టకుండా,పుట్టకుండా చూడాలని దోమతెరలు, మెష్ లు వాడాలనిజి సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ లురాంప్రసాద్ రెడ్డి ,భాస్కర్ ఏఎన్ఎం విజయ రాణి ఆశ పార్వతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత,జహీరాబాద్ ప్రతినిధి** జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఝరాసంగం మండలం సిద్దపుర్ గ్రామానికి చెందిన మొల్ల ముస్తఫా గారికి రూ.46,500 ఎల్గోయి గ్రామానికి చెందిన శారద గారికి రూ.34,000 పొట్పల్లి గ్రామానికి చెందిన నర్సింలు గారికి రూ.14,500 ఝరాసంగం గ్రామానికి చెందిన బస్సప్ప గారికి రూ.60,000 గాను మొత్తం రూ.1,55,000 విలువ గల చెక్కులను శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల పార్టీ అధ్యక్షులు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం గ్రామ అధ్యక్షులు ఏజాస్ బాబా డాక్టర్ నాగన్న సిద్దన్న పటేల్ బాబు మియా సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అనాథ చిన్నారుల కోసం దాతృత్వాన్ని చాటుకున్న పులిమామిడి నవీన్ గుప్త!!



**అక్షర విజేత, శివంపేట.** హైద్రాబాద్ కి చెందిన అమ్మ నాన్న చిన్నారుల ఆశ్రమానికి , విద్యార్థుల ఉన్నత విద్య కోసం తమవంతు సహాయమ్ అందించి ఆదుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరిన వెంటనే చిన్నారుల ఉన్నత విద్యా కోసం తన వంతు సహాయంగా పదహారు వేల రూపాయల సహాయం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త . కోరిన వెంటనే నవీన్ గుప్త అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్ సభ్యులు . ఈ కార్యక్రములో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ , దావూద్ , ఈసరపు రాజు గౌడ్ , మల్లేష్, గౌరీ శంకర్ , ప్రభు లింగం గౌడ్ , లస్కారి ఆంజనేయులు , నాగభూషణం కాంగ్రెస్ మండల యువజన నాయకులు మహేష్, కార్యకర్తలు మరియు పిఎన్జియువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజీద్దాం -పర్యావరణం కాపాడుదాం

### -ప్రతిభ హై స్కూల్ రెస్పాండెంట్ హనుమంత్ రెడ్డి...







**అక్షర విజేత/ మరికల్/ధన్వాడ:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ప్రతిభ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం)యందు శుక్రవారం మట్టి వినాయకులను విద్యార్థులు పాఠశాలలో ప్రతిష్టించినట్లు కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకులతో చేసినటువంటి వినాయకులను ప్రతిష్టించడం నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం నుండి మనకు మనం కాపాడుకునే వాళ్ళం అవుతామని వారన్నారు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుర్రాలగోంది గ్రామ అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికహారం వారోత్సవం

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా గుర్రాలగోంది గ్రామ అంగన్వాడీ కేంద్రం2 శుక్రవారం రోజున పౌష్టికహారం త్సం ఏర్పాటు చేయడం జరిగినాది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణ మట్లడుతు గర్భిణీ స్త్రీలకు పౌష్టికహారం అందిస్థే పుట్ట బోయె బిడ్డ నవ జాత శిశువులు ఆరోగ్యంగా ఉంటరని చేప్పడం జరిగినాదిళ ఇందులో గ్రామ సి ర్ పి లావణ్య అంగన్వాడీ టిచర్ పిట్ల రేణుక తల్లులు గర్భిణీ లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ఘనంగా నిర్వహించిన సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం





**అక్షర విజేత పిట్లం** అంగరంగ వైభవంగా శ్రీ సాయినాధుడు కొలువైదిరిన కుర్తి సాయిబాబా ఆలయ 18 వ వార్షికోత్సవం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ కలాన్ కుర్తి గేట్ వద్ద లక్ష్మీ రమణ స్వామి వారి కరకమలాముల చే శ్రీ షిరిడి సాయి ద్వారకామాయి కరుణామయి ఆశ్రమం యొక్క 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మహిళలు వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు.భక్తులు భక్తిశ్రద్ధలతో సాయినాధునీ ప్రవచనాలు ఆలకిస్తూ స్వామివారికి భజన పాటలు పాడుతూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం

మధ్యాహ్న హారతి ముగించిన తర్వాత ఆడపడుచులు బాబా వారి సన్నిధానం లో బాబా గారికి ఓడి బియ్యం సమర్పించుకొని బాబా గారి కృపకు పాత్రులైనారు. తధానంతరం సాయి సేవా సమితి వారు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను మరియు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించారు

ఈ కార్యక్రమం ఉదయం ఐదు గంటల పదిహేను నిమిషాలకు కాకడ హారతి తో మొదలై రాత్రి వరకు కార్యక్రమాలతో సాయి ఆశ్రమం అంతా భక్తి భావంతో స్వామివారి ప్రవచనాలు ఆలకిస్తూ భక్తి భావం తో వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పిట్లం మండల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందికి రూ.14,500/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# 24 గంటలు.. 23 ఆపరేషన్లు

### -వేములవాడ ఏరియా ఆసుపత్రి మరో రికార్డు
### -గర్భిణులు, ఇతర రోగులకు మెరుగైన సేవలు
### -వేములవాడలో సదరం శిబిరాలు
### -వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్- డాక్టర్ పెంచలయ్య





**అక్షర విజేత వేములవాడ :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయి. 24 గంటల్లో 23 ఆపరేషన్లు చేసి దవాఖాన సత్తా చాటారు. కార్పొరేట్ కు దీటుగా ముందుకు సాగుతున్నారు. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో గత 24 గంటల్లో మరోసారి రికార్డు స్థాయిలో 23 వివిధ రకాల ఆపరేషన్లు అయ్యాయి. ఇందులో 10 డెలివరీలు,2 గర్భసంచి లో గడ్డ, 5 సాధారణ శస్త్ర చికిత్సలు, 1 కంటి ఆపరేషన్ మరియు 5 ఆర్తో ఆపరేషన్లు ఉన్నాయి. సూపరింటెండెంట్ సీనియర్ సర్జన్ డాక్టర్ పెంచలయ్య, గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, కంటి వైద్య నిపుణులు రత్నమాల, ఆర్థో డాక్టర్ అనిల్ మరియు మత్తు వైద్య నిపుణులు డా.రాజశ్రీ,డా.తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సేవలు అందించిన వైద్యులను డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

**ప్రభుత్వ విప్, కలెక్టర్ సహకారంతో..**

వంద పడకల ఆసుపత్రి లో ప్రస్తుతం అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని సూపరింటెండెంట్ సీనియర్ సర్జన్ డాక్టర్ పెంచలయ్య తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సహకారంతో మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు.పోస్టు మార్టం సేవలు, స్కానింగ్ సేవలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

**వేములవాడలో సదరం శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి**

వేములవాడ నియోజక వర్గంలో సదరం క్యాంపునకు దరఖాస్తు చేసుకున్న వారు ఆయా తేదీల్లో నిర్ణయించిన సమయానికి రావాలని డాక్టర్ పెంచలయ్య సూచించారు.వైకల్య నిర్ధారణ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకే మట్టి విగ్రహాల పంపిణీ



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ కపుల్స్ సింగరేణి వారి ఆధ్వర్యంలో పద్మావతి మెడికల్ స్టోర్, సంతోష్ కిరణా వారి ఆర్థిక సహకారంతో పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బెల్లంపల్లి పట్టణ వన్ టౌన్ సీఐ దేవయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ లు ప్రారంభించి ప్రజలకు విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన విగ్రహ దాతలను వారు అభినందించారు. కార్యక్రమంలో పాత శ్రీకాంత్, పెద్ది రాజేందర్ , రేణిగుంట్ల శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, పాత భాస్కర్, కొడిపాక విద్యాసాగర్, జైన శ్రీనివాస్, నల్మా సంతోష్, బాల సంతోష్ లు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ కొరకే మట్టి విగ్రహాల పంపిణీ



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ కపుల్స్ సింగరేణి వారి ఆధ్వర్యంలో పద్మావతి మెడికల్ స్టోర్, సంతోష్ కిరణా వారి ఆర్థిక సహకారంతో పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బెల్లంపల్లి పట్టణ వన్ టౌన్ సీఐ దేవయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ లు ప్రారంభించి ప్రజలకు విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన విగ్రహ దాతలను వారు అభినందించారు. కార్యక్రమంలో పాత శ్రీకాంత్, పెద్ది రాజేందర్ , రేణిగుంట్ల శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, పాత భాస్కర్, కొడిపాక విద్యాసాగర్, జైన శ్రీనివాస్, నల్మా సంతోష్, బాల సంతోష్ లు పాల్గొన్నారు

# 9న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు డెమో, ఇంటర్వ్యూలు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 9న ఉదయం 10 గంటలకు డెమో, ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇంగ్లీష్-1, కామర్స్ టాక్సేషన్-1, బాటనీ-1, జువాలజీ-2 పోస్టులకు శుక్రవారంతో దరఖాస్తు గడువు ముగిసిందని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులతో పాటు పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు గల అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు ఉన్నవారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డి, నెట్, సెట్, ఆధార్ కార్డు, లోకల్ సర్టిఫికెట్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు రావాలని స్పష్టం చేశారు.

# క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "జర్నలిస్ట్ డే"



అక్షర విజేత కొండపాక  క్రియేటివి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపాక మండలం సిరసనగండ్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జర్నలిస్ట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను సత్కరించారు. విద్యార్థులకు నేటి సమాజంలో విలేఖరుల పాత్ర" అనే అంశం మీద ఉపన్యాసపోటి నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్ తో మాట్లడుతూ విలేకరులకు సమాజానికి దిక్సూచి వంటి వారని సమాజంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేస్తారన్నారు. సమాజానికి రెండు కళ్ళ లాంటి వంటివారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్ మాట్లాడుతూ విలేకరులు ప్రతి వ్యక్తి ఉదయం లేవగానే పేపర్ టి.వి.న్యూస్ చూసే దినచర్య ప్రారంభిస్తారన్నారు. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి పాశం నక్షత్ర, ద్వితీయ బహుమతి ఇరుకుల హేమ తృతీయ బహుమతి పుల్ల ఐశ్వర్య పొందారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దయానంద్, సరస్వతీ,కిష్టారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిట్లం గ్రామ పంచాయితీని తనిఖీ చేసిన డిఎల్ పిఓ



అక్షర విజేత పిట్లం. పిట్లం గ్రామపంచాయతీ నీ కస్మికంగా తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ నాగరాజు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నీ డి ఎల్ పి ఓ తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ కావున అధికారులు సమయపాలన పాటించాలని పంచాయతీ పరిధిలో పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వర్షాకాలం సమయం కావున సీజనల్ వ్యాధిలో ప్రభలకుండా తగిన జాగ్రత్తలు ప్రజలకు సూచించాలని మరియు గ్రామంలో ఇంటి నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేసి అనుమతి ఇవ్వాలని గ్రామంలో డ్రైనేజీ నిల్వ లేకుండా చెత్త చెదారం లేకుండా చూడాలని బ్లీచింగ్ పౌడర్ వేయించాలని సౌకర్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మరియు పిట్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ఈవోలు వీధులలో సక్రమంగా హాజరు కావాలని రికార్డులు కరెక్ట్ గా ఉండాలని గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణపై మంచినీటి సౌకర్యం సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు ప్రజలకు సూచించాలని ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్రామంలో చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో యాదగిరి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత : రత్నాపురం నారాయణ



అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్ : మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం లో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్న రత్నాపురం. నారాయణ ఈ.. నారాయణుడు అతి చిన్నలి వయసులోనే ఉపాధ్యాయ వృత్తి లో ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది ఎంజేపీ నర్సాపూర్ ( బాలుర )ఇచ్చోడ. గురుకుల ఉపాధ్యాయుడిగా అతి చిన్న వయసులో ఉద్యోగం పొంది, అతి తక్కువ సమయంలో విద్యార్థులకు క్రమశిక్షణ విలువలతో పాటు నైతికత ,నాణ్యమైన విద్యను అందిస్తూలి గురుకులాన్ని ప్రగతిపతం లో నడిపస్తున్నందుకు కలెక్టర్ రాజర్షి షా గారు మరియు ఎమ్మెల్యే పాయల్ శంకర్ గార్ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు మరింత గురుకులాన్ని అకాడమిక్ లో 100% ఫలితాలను సాధించాలని కలెక్టర్ కోరుతూ అభినందించారు. ఈ అవార్డు పొందడం వల్ల విద్యార్థులు తోటి సహోపాధ్యాయులు బంధుమిత్రులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్.!!



అక్షర విజేత, శివంపేట. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి దర్శన్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న బాలామృతం మంచి పోషకాహారం



అక్షర విజేత కొండపాక  పిల్లలకు పోషకాహారం అందిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ రామ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శు క్రవారం పోషణ మాసం సందర్భంగా పోషకాహార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతం సద్వినియం చేసుకోవాలన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలామృతంతో తయారుచేసిన వివిధ రకాల వంటకాలను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, తల్లులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎడ్ల సోమిరెడ్డి

**-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు 5000 ఆర్థిక సహాయం అందించిన అయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి**



అక్షర విజేత నంగునూర్:- సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన పూర్వ ఉపాధ్యాయులు బెజ్జరబోయిన గాలయ్య ఆయన గట్లమల్యాల తో పాటు చుట్టూ ఉన్న గ్రామాల ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి మంచి గురువు గా పేరు తెచ్చుకున్నాడు మరణించిన సంగతి తెలుసుకొని శు క్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మేన్ ఎడ్ల సోమిరెడ్డి మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు సూచన మేరకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల చారి తిరుపతి శ్రీను ఎర్ర బాబు శ్రీకాంత్ పరశురాములు ప్రవీణ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దుద్దెడ శివారులో లీగల్ వెంచర్ ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం దుద్దెడ శివారులోని సప్తగిరి లీగల్ వెంచర్ ను జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు. వెంచర్ లో నిబంధనల ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిపిఓ వందనం , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దిలీప్ నాయక్, పి ఆర్ ఏ ఈ తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### -మట్టి గణపతి తయారీ పై అవగాహన



అక్షర విజేత కొండపాక మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో కుకునూరుపల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మట్టి గణపతి తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పిఓపి తో తయారుచేసిన గణపతి ల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మట్టితో చేసిన గణపతి లనే తయారుచేసి పూజించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఘనంగా జర్నలిస్ట్ డే కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట శుక్రవారం రోజు జర్నలిస్టు సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజలహరి కృష్ణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాభన్ వద్ద దళిత బంధు లబ్ధిదారుల నిరసన




అక్షర విజేత వాజేడు తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర దళిత బం ధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి కన్వీ నర్ చిట్టిమల్ల సమ్మయ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాదు ప్రజా భవన్ రెండో విడత దళిత బంధు పథకం నిధులు మంజూరు చేయాలని ప్రజా వాణిలో దరఖాస్తులను శుక్రవారం అందజేసి ప్రజా భవన్ ముందు నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 నెలలు కావస్తున్న గత ప్రభుత్వంలో కేటాయిం చిన మూడు లక్షల రూపా యలను ఇంతవరకు విడు దల చేయలేకపోవడం చాలా దురదృష్టకరమని దళితుల పక్షపాతిగా దళితుల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీగా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మాకు మంజూరైనటువంటి దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి నాయకులు ఎలుక దేవయ్య రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి దుర్గం రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమంత్రి సీతక్క తక్షణమే చొరవ చూపి అధికా రులకు దళిత బంధు నిధులు విడుదల చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లేనిపక్షంలో కొద్దిరోజుల్లోనే ప్రత్యేక కార్యాచరణను రాష్ట్రవ్యాప్తంగా దళితులు రూపొందించుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యక్రమాలు చేయబోతున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో దళిత బంధు లబ్ధిదారు లు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను 4 వ పిసిసి అధ్యక్షుడి నియామకం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు : వేముల సాంబయ్య గౌడ్



అక్షర విజేత నర్సంపేట/ గౌడ సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞత అభివందనాలు తెలియచేసారు నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర నాల్గవ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమించడంపై వారు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంటు సభ్యులు ఇండియా కూటమి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ ,పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ పక్ష నేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణ లో గౌడ సామాజివర్గానికి పెద్దపీట వేసి ప్రత్యేకంగా గుర్తించినందుకు గాను వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని, మహేష్ కుమార్ గౌడ్ నిబద్ధతగల పార్టీ కార్యకర్తగా విద్యార్థి సంఘం నాయకుడిగా కొనసాగి నేడు పిసిసి అధ్యక్షుడిగా ఎదగడం వారి నిబద్ధతకు నిదర్శనం అని వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు వారికి పీసీసీ అధ్యక్ష పదవి ఇప్పించడంలో పూర్తిస్థాయిలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అన్నారు.

## మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్రపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ చాంబర్ లో మట్టి గణపతి ప్రతీమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా ప్రజలందరికీ తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్దమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి.

జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు. పర్యావరణాన్ని కాపాడడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు.అనంతరం సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలెక్టరేట్ సిబ్బంది మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేశారు. పర్యావరణ ప్రేమికులు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



అక్షర విజేత సిద్దిపేట రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం ఎలా అవుతున్నాయి, మరియు ట్రాఫిక్ వైలేషన్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

సిద్దిపేట పట్టణంలో త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్, తదితర ట్రాఫిక్ వైలేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన 13 వాహన యజమానులకు పాత పెండింగ్ చాలాన్స్ ఉన్న వాహనదారుల ద్వారా 11,250/- రూపాయలు కట్టించడం జరిగింది. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

## అపటోరియ పరిశ్రమ-3 ముందు ధర్నా నిర్వహించిన కాంట్రాక్టు కార్మికులు

### -కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్లమాచనూరు గ్రామంలోని అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ 9 ఇప్పటి అపిటోరియ-యూనిట్ 3 పరిశ్రమ ముందు కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. గత 20 సంవత్సరాల నుండి పరిశ్రమలో పనిచేస్తున్న సీనియర్ టి ప్రకారం వేతనాలు పెంచడం లేదని, మెయింటెనెన్స్ ఎంప్లాయిస్కు పర్మినెంట్ చేయడం లేదని, పండుగల రోజు డ్యూటీలకు రానివ్వడం లేదని, కంపెనీ యజమాన్యం తమ అవసరాల కోసం కార్మికులను వాడుకుంటున్నారని కార్మికులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా కంపెనీలో పని చేస్తుంటే కంపెనీ యాజమాన్యం మొండి వైఖరి వహిస్తూ కాంట్రాక్టు కార్మికుల పైన తన జులుం చూపిస్తుందని కార్మికులు వాపోయారు. మెయింటెనెన్స్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని లిస్టు బహిర్గతం చేసిన తర్వాత మళ్ళీ వెనక్కి తీసుకున్నారని, వెంటనే మెయింటెనెన్స్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫెస్టివల్ రోజు కాంట్రాక్ట్ కార్మికులను డ్యూటీలకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హౌస్ కీపింగ్ మహిళలకు పిహెచ్ రోజు సగం మందికి మాత్రమే డ్యూటీ ఇస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా కార్మికులు ధర్నా చేస్తా ఉంటే యజమాన్యం మొండి వైఖరితో మాతో చర్చించదడనికి కంపెనీ హెచ్ఆర్ గాని, యజమాన్యంగాని గేటు బయటికి రావట్లేదు అని కార్మికులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ అవసరాలకు కార్మికులను ఉపయోగించుకొని సమస్యల పరిష్కారం కోసం అడుగుతుంటే కార్మికుల వద్దకు యాజమాన్యం రావట్లేదని, యజమాన్యం మొండివైఖరి వీడి కార్మికులతోని చర్చించాలని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com